

సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 1వ తేదీ నుంచి ఈ నెల 30వ తేదీ వరకూ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్కె.ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అమలాపురం టౌన్, అల్లవరం, అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం, ముమ్మిడి వరం, ఐ.పోలవరం, కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలకు ఇది వర్తిస్తుందన్నారు. వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి నిర్వహించడానికి వీలు లేదన్నారు. అటువంటివి జరప డానికి అమలాపురం పోలీసు సబ్ డివిజన్ అధికారి వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని అందరూ గమనించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు అందరూ సహకరించాలన్నారు.

గోదారి చెంత తాగునీటి చింత

- దాహంతో అలమటిస్తున్న గ్రామాలు
- ఎర్రపోతవరం ఎస్సి కాలనీకి 8 ఏళ్లుగా అందని మంచినీరు

ప్రజాశక్తి- రామచంద్రపురం

చెంతనే గోదావరి ఉన్నా అక్కడ ప్రజలకు తాగునీటి చింతమాత్రం తీరట్లేదు. జల జీవన మిషన్ శివారు గ్రామాలకు చుక్కనీటిని అందించలేకపోతోంది. దళితవాడలకు తాగునీరు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.

కె.గంగవరం మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాలైన పాతకోట, మసకపల్లి, బట్లపాలిక, ఎర్ర పోతవరం, బ్రహ్మపురి, సుందరపల్లి, తామరపల్లి, కోటిపల్లి, ఊడుమూడు గ్రామాలు నీటి ఎద్దడికి గురవుతున్నాయి. ఈ మండలానికి జల జీవన ద్వారా నిధులు మంజూరైన పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. ఎర్రపోతవరం గ్రామంలో ఎస్సీ కాలనీ లో 8 ఏళ్లుగా మంచినీరు అందడం లేదు. దీంతోపాటుగా జంగమ కాలనీలోనూ, పంపనవారి పాలెం లోను తాగునీరు అందడం లేదు. ఇక్కడ మంచినీటి కొళాయిలు అలంకారప్రాయంగానే దర్శనమిస్తున్నాయి.

కె.గంగవరం మండలానికి రూ. 15 కోట్లు మంజూరు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ పథకం ద్వారా కె.గంగవరం మండలానికి రూ. 15 కోట్ల నిధులు కేటాయించారు. ఈ నిధులతో మంచినీళ్ల ట్యాంకులు మరమ్మతులు ఇంటింటికీ పైప్‌లైన్లు వేయాల్సి ఉంది ఇప్పటి వరకు మంజూరైన రూ.15 కోట్లలో కేవలం రూ 5.5 కోట్లు పనులు మాత్రమే పూర్తయ్యాయి మిగిలిన రూ. 9.5 కోట్ల పనులు పూర్తి కావాల్సి ఉంది ఈ మండలంలో పనులు అంతంత మాత్రమే కొనసాగుతున్నాయి అనేది ఇక్కడ ఖర్చుపెట్టిన నిధులను బట్టి అవగతం అవుతోంది.



తామరపల్లిలో తాగునీటి కోసం వేచి ఉన్న గ్రామస్తులు(ఇన్‌సెట్)లో వాటర్‌ట్యాంక్)



ఎర్ర పోతవరం ఎనిమిదేళ్లుగా అలంకారప్రాయంగా ఉన్న కుళాయి

రామచంద్రపురం మండలానికి రూ.18 కోట్ల 'జలజీవన్ 'నిధులు

రామచంద్రపురం మండలంలోని ఇంటింటికి కుళాయిలు వేయడం మంచినీరు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జలజీవన్ మిషన్ నిధులు రూ.18 కోట్లు మంజూరయ్యాయి. ఇక్కడ పనులు ఇప్పటివరకు రూ.14 కోట్లతో పనులు పూర్తి చేశారు. మరో రూ.4 కోట్ల పనులు పూర్తి చేయాల్సి ఉంది. జల జీవన్ మెషిన్ కు తవ్విన గోతులను సక్రమంగా పూడ్చడం లేదని పలు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేసవిలోనైనా పనులను పూర్తి చేసి అన్ని గ్రామాలకు సక్రమంగా మంచినీరు అందించాలని కె.గంగవరం మండలం, రామచంద్రపురం మండలాల ప్రజలు అధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

రూ.2 లక్షలు నిధులు అడిగాం



కె.గంగవరం మండలంలో వచ్చే వ్యాసమైన దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి పరిష్కరించేందుకు మండల పరిషత్‌ను రూ.2 లక్షలు నిధులు అడిగాము. దంగేరు గ్రామ వాటర్ స్కీం నుంచి 29 శివారు ప్రాంతాలకు మంచినీరు సరఫరా చేస్తున్నా మన్నారు. కాలువలు 30 రోజులు నిలిపివేస్తే సమస్య ఉండదని 45 రోజులు పైగా నీటిని నిలిపివేస్తే సమస్య ఉత్పన్నం అవుతుంది. తామరపల్లి, మసకపల్లి, బ్రహ్మపురి బట్లపల్లి గ్రామాల్లోనూ, ఎర్ర పోతవరం గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. త్వరలో జరిగే మండల పరిషత్ సమావేశాల్లో చర్చిస్తాము.

-రాహుల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ కె.గంగవరం, రామచంద్రపురం

కొనసాగుతున్న జలజీవన్ పనులు



కె.గంగవరం, రామచంద్రాపురం మండలాలకు జలజీవన్ మిషన్ ద్వారా రూ 33 కోట్లు నిధులు మంజూరయ్యాయి. 2021 నుంచి 'జలజీవన్' పనులు ప్రారంభించాము. కాంట్రాక్టర్లు పనుల సక్రమంగా పూర్తి చేయకపో వడం వల్ల ఆలస్యమైంది. రామచంద్రపురం మండలంలో 52 పనులు రూ.18 కోట్లతోనూ, కె.గంగవరం మండలంలో 87 పనులు రూ. 15 కోట్లతోనూ ప్రారంభించాం. వీటిలో ఇప్పటికీ రూ.11 కోట్ల పనులు పూర్తి చేశాం. రూ.22 కోట్లు పనులు పూర్తి చేయాలి. కె.గంగవరం మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కషి చేస్తాను.

-రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్, డిఇ

తాగునీటి కోసం ఎదురుచూపులు



కె.గంగవరం మండలం తామరపల్లి గ్రామంలో రెండేళ్లుగా నిధులు మంజూరైన తాగునీటి ట్యాంకు నిర్మాణం నోచుకోలేదు. ఇక్కడ జలజీవన్ మిషన్‌కు రూ.24 లక్షలు మంజూరయ్యాయి దీంతో గ్రామంలో 20,000 లీటర్ల మంచినీటి ట్యాంకు నిర్మాణం పైపులైను నిర్మించాల్సి ఉంది. కాంట్రాక్టర్ రెండేళ్లగా కడుతున్నా ఎప్పటికీ పనులు పూర్తి చేయలేదు. ప్రస్తుతం ఉన్న ట్యాంకు మంచినీరు సరి పోక గ్రామస్తులు ఇక్కట్ల గురవుతున్నారు. వెంటనే అదనపు ట్యాంక్ నిర్మాణం చేపట్టి పైప్‌లైన్లు పూర్తి చేయాలాని విజ్ఞప్తి చేస్తున్నారు.

- తోకలు మంగాదేవి, తామరపల్లి, గ్రామ సర్పంచ్



అమలాపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద మహిళల ధర్నా, మద్దతు తెలిపిన సిపిఎం నాయకులు

మద్యం షాపు తొలగించాలని ధర్నా

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచవరం శివారు పి.గన్నవరం ప్రధాన రహదారిని ఆనుకొని ఎస్‌సి ఏరియాలో మద్యం షాపు తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం సత్య వైన్ షాప్ ఎదుట మహిళలు ధర్నా నిర్వహించారు. మద్యం షాపునకు ఇరువైపులా వెంకటేశ్వర కాలనీ, కుసుమ వారి పేట, ప్రాథమిక పాఠశాల, అంగనవాడీ సెంటర్ లు ఉన్నాయని వాటి దగ్గరలో ఏ విధంగా మద్యం షాపుకు అనుమతులు ఇచ్చారంటూ అధికారులను నిలదీశారు. మండల మాల మహానాడు అధ్యక్షులు నాగవరపు నాగరాజు, బిఎస్‌పి నాయకులు తాడి రాంబాబు ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు నినాదాలు చేస్తూ మా మన ప్రాణాలకు రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. మద్యం షాపు తొలగించే వరకూ ఆందోళన విరమించేది లేదని జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మద్యం షాపు నిర్మాణానికి సంబంధించి పంచాయతీ అనుమతులు లేకుండా ఎలా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. కలెక్టర్, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదని వారు వాపోయారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పి.గన్నవరం, అంబాజీపేట, మామిడికుదురు ఎస్‌ఐ లు శివకృష్ణ, కె.చిరంజీవి, ఎ.చైతన్య కుమార్ తమ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహిళలకి మద్దతు తెలిపిన సిపిఎం

అమలాపురం: అంబాజీపేటపేట మండలం మాచవరం ప్రధాన రహదారిని ఆనుకొని దళిత వాడల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపు (సత్యవైన్స్) ను తొలగించాలని అమలాపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద గురువారం మహిళలు నిర్వహించిన ధర్నాకి సిపిఎం జిల్లా కమిటీ తరపున మద్దతు తెలియజేశారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పలుమార్లు అధికారులు వద్దకు వెళ్లిన స్పందన కరువైందని మాకు న్యాయం జరిగే వరకు కూడా పోరాటం ఆగదన్నారు. మహిళలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు తమ ఆవేదన తెలియజేశారు. అంబేద్కర్ విగ్రహం చెంతనే మద్యం షాపు ఏర్పాటుచేయడం పై దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబాజీపేట మాచవరం వెంకటేశ్వర కాలనీ జనావాసాలకు ఆనుకుని మద్యం షాపుని తొలగించాలని లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకి దిగుతామనికారెం వెంకటేశ్వరరావు ఎక్సైజ్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బీమాల శ్రీను తదితరులు మద్దతు తెలియజేశారు.



మాచవరం పరిధిలో మద్యం షాపు తొలగించాలని ధర్నా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలో అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో శుక్రవారం అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండల పరిధిలోని కాట్రేనికోన సబ్ స్టేషన్, చెయ్యేరు సబ్ స్టేషన్లో లైన్ల మరమ్మతులు, బై మెయింటినెన్స్ నిమిత్తం పనిచేస్తారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని అన్నారు.




పరామర్శిస్తున్న గన్నవరపు శ్రీనివాసరావు

వైసిపి నాయకుడు మేడిశెట్టికి పరామర్శ

ప్రజాశక్తి - అయినవిల్లి

కె.జగన్నాధపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మేడిశెట్టి శ్రీనివాస్ నాయనమ్మ మేడిశెట్టి కళావతి ఇటీవల మరణించారు. ఆమె అకాల మరణంతో బాధపడుతున్న మేడిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను గురువారం పి.గన్నవరం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు పరామర్శించారు. ఆయన వెంట కనుమూరి సత్య నారాయణ రాజు, మట్టపర్తి రామారావు,కర్రి సుబ్రహ్మణ్యం,వేటుకూరి చందురాజు, చామకూర గణపతి తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

ఉపాధ్యాయ సంక్షేమానికి యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయమని కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావును అన్నారు. మండల యూటీఎఫ్ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సిపూడి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ అకాల మరణం పొందిన యూటిఎఫ్ సభ్యులు గొంగడ ఆనందరావు కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు యుటిఎఫ్ మండల శాఖ పక్షాన రూ. 3 లక్షల చెక్కును ఏర్పాటు చేశారు. దీంతో యుటిఎఫ్ మండల శాఖ ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావును ఆహ్వానించి, ఆయన చేతుల మీదుగా గురువారం అదే ఉన్నత పాఠశాలలో ఓదార్పు సమావేశం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ సత్యానం దరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి యుటిఎఫ్ ఎనలేని సేవలు చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రజల విపత్కరపరిస్థితులలో సమాజానికి సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని, యుటిఎఫ్ సంఘాన్ని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.



టీచర్ ఆనందరావు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌ఎ సత్యానందరావు

ఇందుకు ముఖ్య అతిథులుగా కూటమి సీనియర్ నేతలు ఈదల సత్తిబాబు, రాయుడు బాబ్జీ, దున్నే స్వామి నాయుడు, ఉండమట్ల బాలాజీ, పవన్, తదితరులు హాజరై యుటిఎఫ్ సంఘ సభ్యులను అభినందించి, మరిన్ని సేవా కార్యక్రమాలు మీ సం ఘం ద్వారా నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు వైవివి.రమణ, పివివిజిఎస్‌ఎన్. మూర్తి, దాసరి నాగేశ్వరరావు, బొంతు లోకేష్, జ్యోతి బస్సు, బేతనీడి శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రవీణ్ మృతిపై విచారణ జరిపించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పై సిబిఐ విచారణ జరిపించి నిజాలను నిగ్గు తేల్చాలని ముమ్మిడివరం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ ఫెడరేషన్ సమాఖ్య డిమాండ్ చేసింది. ఇటీవల రాజమహేంద్రవరం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆయన మతిని నిరసిస్తూ పాస్టర్ ఫెలోషిప్ ఫెడరేషన్ సమాఖ్య అధ్వర్యంలో గురువారం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కాశీవానితూము సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు జాతీయ రహదారి 216 పై శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నుద్దేశించి పలువురు పాస్టర్లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై సిబిఐ విచారణ చేసి నిజాలను త్వరితగతిన వెలికితీ యాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీ హై స్కూల్ సెంటర్, బస్ స్టాండ్ సెంటర్, బల్లాగేటు, పోలీసు స్టేషన్ సెంటర్ల మీదుగా తహశీల్దార్ కార్యాల యానికి వెళ్లి తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సంగతి యాత్రకు జిల్లా సిఐటియు నాయకులు జి.దుర్గా ప్రసాద్, కుల వివక్ష పోరాట సమితి నాయకులు తులసి రావులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా



శాంతి ర్యాలీకి మద్దతు తెలిపిన సిఐటియు నాయకులు

ఇరువురు మాట్లాడుతూ ప్రవీణ్ మృతిపై విచారణను వేగవంతం చేసి దోషులను గుర్తించి కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముమ్మిడివరం మండల క్రైస్తవ సంఘం అధ్యక్షుడు రెవరెండ్ వజ్రపు జోసెఫ్, రెవరెండ్ సరెళ్ళ ఇమ్మాను యేల్, రెవరెండ్ ఈతకోట పాల్ రాజు, ఐ.పోలవరం మండల క్రైస్తవ సంఘం అధ్యక్షుడు రెవరెండ్ వీధి ప్రేమానంద పాల్, కాట్రేనికోన మండల క్రైస్తవ సంఘం అధ్యక్షుడు రెవరెండ్ గెడ్డం బాబీ, జిల్లా నాయకులు రెవ.వడ్డి శామ్యూల్ జ్యోతి, రెవరెండ్ ఉండ్రాజవరపు ప్రసాద్, సిఆర్‌పిఎఫ్. అధ్యక్షుడు రెవరెండ్ పౌల్ ప్రసాద్, యూత్ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయం-2.0తో నాటుసారా నిర్మూలన

ప్రజాశక్తి - ఆలమూరు

ఎపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 ద్వారా అందరి సమన్వయంతో పల్లెల్లో నాటు సారా నిర్మూలన సాధ్యమవుతుందని అమలాపురం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అమర్ బాబు అన్నారు. ఆలమూరు ఎక్సైజ్ డివిజన్ పరిధిలో మండలంలోని మడికి, చొప్పెల్లలలో గురువారం అవగాహనా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈమేరకు ఎక్సైజ్ సిఐ ఐడి.నాగేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్ఐలు పి.రాం బాబులు, జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశ ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా నాటు సారా వలన కలిగే దుష్ప్ర భావాలను వివరించారు. నాటు సారా విక్రయించినా, తయారుచేసిన రవాణా చేసిన చట్టప్రకారంగా నేరమన్నారు. నాటు సారా తయారీ, విక్రేతలపై పీడీ యాక్ట్‌ను కూడా ప్రయోగిస్తారన్నారు. అలాగే ఆయా ప్రదేశాల్లో నిర్మూలన పోస్టర్ను ఆవిష్కరించి, వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దంగేటి చంద్రకళ బాపనయ్య, ఉండ్రాజుకు మౌనిక చిన్న, సెక్రటరీలు వెంకటరత్నం, వెంకటరెడ్డి, విఆర్ఒలు సత్యనారాయణ వెంకట్, సచివాలయ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆక్వా జోన్ వ్యతిరేకిస్తూ గ్రామ సభలో వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఆక్వా చెరువులుగా మార్చడానికి అనుమతించం

వెలువలపల్లి రైతులు

ప్రజాశక్తి - అయినవిల్లి

సంవత్సరానికి మూడు పంటలు పండే సారవంతమైన వరిచేలను రొయ్యల చెరువులుగా మార్చడాన్ని ఎంత మాత్రం అనుమతించబోమని వెలువలపల్లి గ్రామానికి చెందిన రైతులు అధికారులకు స్పష్టం చేశారు. మండలంలోని వెలువలపల్లి గ్రామంలో ఆక్వా జోన్ ఏర్పాటు విషయమై గ్రామసభ స్థానిక సచివాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలువలపల్లి గ్రామానికి చెందిన,గ్రామంలో పొలాలు కలిగిన రైతులు పెద్ద ఎత్తున గ్రామసభకు అధికారుల ఎదుట హాజరయ్యారు. మత్స అభివృద్ధి అధికారి త్రిమూర్తులు ఎదుట రైతులు పలు అభ్యంతరాలను వెలిబుచ్చారు. పంటల సాగుకు ఎంతో అనువైన సారవంతమైన నేలలను ఆక్వాజోన్‌గా మార్చేందుకు అధికారులు చేసే ఏ ప్రయత్నాన్ని తాము అనుమతించబోమని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా చెరువులు తవ్విన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అనుమతులు లేకుండా సాగవుతున్న చెరువులను ధ్వంసం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. సదరు చెరువులకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన విద్యుత్ శాఖాధికారులు పై చర్యలు తీసుకోవాలని కోరారు. పలు విషయాలపై వారు అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తమ డిమాండ్లను సకాలంలో నెరవేర్చకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి చక్ర రామారావు గ్రామ సర్పంచ్ బొంతు మణి , టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా వనుములు రావు, వైసిపి నాయకుడు బొంతు శ్రీనివాసరావు, కె.రామకృష్ణ రాజు, బడుగు వెంకటేష్, పరమట నాని, మేడిశెట్టి శంకర్రావు, అడపా సత్తిరాజు, మేడి శెట్టి వెంకటేశ్వరరావు, సుంకర కోటేశ్వరరావు, పిల్లా సూర్యనారాయణ, నెయ్యిలో సత్యనారాయణ, తదితరులు ఆక్వా జోన్ ను వ్యతిరేకించి అధికారులకు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

వెంకన్న కళ్యాణోత్సవాలు విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి గ్రామంలో వేం చేసియున్న శ్రీ దేవి భూ దేవి సమేత శ్రీ వెంకటే శ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలలో యాత్రికులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించి కల్యాణోత్సవాలను విజ యవంతం చేయాలని ఎంఎల్‌ఎ బండారు సత్యానంద రావు అధికారులకు సూచించారు. గురు వారం ఆలయ ప్రాంగణము లో స్వామివారి వార్షిక కళ్యాణం ఉత్సవాల నిర్వహణపై అధికారులతోకలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఎంఎల్‌ఎ మాట్లా డుతూ ఈ ఈనెల 7 తేదీ నుండి 13 వరకు ఘనంగా ర్వహిం చాల న్నారు. 7న స్వామివారి ధ్వజారోహణ నిత్య బలిహరణ, దర్శనాలు, 8న స్వా మివారి తీర్థం, రథో త్సవం, కళ్యాణం, 9న ఉన్న వాహన మహోత్సవం, 10న సదస్యము, 11న గోదావరి నదిలో తెప్పో త్సవము, 12న మహాపూర్ణ హారతి, చక్రస్నానాలు, 13న పుష్ప యాగరో ఉత్స వాలు ముగుస్తాయన్నారు. వచ్చే యాత్రి కులకు ఎటు వంటి అసౌకర్యాలు కలుగ కుండా దేవస్థానం తరుపున వివిధ ప్రభు త్వ శాఖలు, స్వచ్ఛంద సేవ సంస్థలు సహకారం అందించాలన్నారు. కలెక్టర్ మా ట్లాడుతూ యాత్రికులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, దేవదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహక అధికారి నల్ల సూర్య చక్రధర్ రావు, జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు, డిఎస్‌పి మురళీ మోహన్, ఆర్‌డిఒ పి.శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎంఎల్‌ఎ

ఆక్వా ఫీడ్ కెమికల్స్ విక్రేతలకు లైసెన్స్‌లు తప్పనిసరి

ప్రజాశక్తి - అమలాపురం

గత మార్చి 24వ తేదీన జరిగిన ఆక్వా రంగంలో యాంటీ బయోటిక్ నిషేధంపై ఏర్పడిన జిల్లా స్థాయి కమిటీ సమావే శంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నిర్ణయాల మేరకు ఈనెల 30వ తేదీ లోపు జిల్లాలోని ఆక్వా ఫీడ్ కెమికల్స్ విక్రయించు దుకా ణదారులందరూ తప్పని సరిగా ఏపీ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి చట్టం కింద లైసె న్సులు విధిగా పొంది ఉండాలి లేదా దరఖాస్తు చేసి ఉండా లని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎల్‌బిఎస్. వర్ధన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లేనిపక్షంలో మే నెల ఒకటో తేదీ నుండి నిర్వహించే తనిఖీలలో లైసెన్సులు పొందని లేదా దరఖాస్తులు చేయని దుకాణదారులకు చట్ట ప్రకారం రూ.5లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని లేదా దరఖాస్తు చేసి ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

యాప్‌ల పేరుతో వేధింపులు ఆపాలి : కృష్ణవేణి

ప్రజాశక్తి - మండపేట

అంగన్‌వాడీలపై యాప్‌ల పేరుతోవేధింపులు ఆపాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజుకొక యాప్ ప్రభుత్వం పెడుతుందని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా అంగన్‌వాడీలపై పని భారం పెంచుతున్నారన్నారు. 2జి నెట్వర్క్ ఫోన్ ఇచ్చి 5జి నెట్‌వర్క్యులో చేయాలంటే ఎలా సాధ్యమవుతుందనేది ప్రభుత్వం ఆలోచన చేయకుండా అంగన్వాడీలను తీవ్రమైన పని ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. దీనితో అంగన్‌వాడీలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వేధింపులు ఆపాలని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనం ఇచ్చి, సౌకర్యాలు కల్పిస్తే కచ్చితంగా పనిచేస్తారన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు నేడు 2.0 వర్షన్ బాల సంజీవని యాప్‌లో కొత్త వర్షన్ ను సవరించి ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుండి, కంపల్సరీ వర్కర్, హెల్పర్ ఫోటో తీసి, సబ్మిట్ చేసి, ప్రీస్కూల్ పిల్లల ఫొటోలను కూడా ఇన్ టైంలో తీసి, సబ్‌మిట్ చేయాలని, వారికి సంబంధించిన మెనూలను కూడా ఇన్ టైంలో ఆన్లైన్ చేయాలని నిబంధనలు పెట్టారని అన్నారు. దీనిని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధ అంగన్‌వాడీ యూనియన్లు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఆఫ్ డే స్కూల్స్ ఉదయం 8 గంటల నుండి 12 గంటల దాకా స్కూల్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. చిన్నారులు ఎనిమిది గంటలకు రావాలంటే ఇబ్బంది పరిస్థితులు ఉన్నాయన్నారు. సంబంధించిన అధికారులు, బాల సంజీవిని 2.0 , వర్షన్లో మార్పులు చేయవలసిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన రైస్, దాల్, ఆయిల్, బాలామృతము, పాలు, గుడ్లు, సంపూర్ణ పోషణ కిట్స్, సకాలంలో అంగన్వాడీ కేంద్రాలకు చేరడం లేదని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చిన్నారులకు మే నెల అంతా టేక్ హోమ్ రేషన్ తో వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు



ప్రారంభిస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి

బోడసకుర్రులో 'ఉపాధి ' పనులు ప్రారంభం

ప్రజాశక్తి - అల్లవరం

బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వ ర్యంలో ఉపాధి హామీ పనులు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు చింతా శ్రీనివాస్, నీటి సంఘం డైరెక్టర్ దొమ్మేటి భావన, నాయకులు నాగేశ్వ రరావు, దొమ్మేటి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి దుర్గశ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ శ్యాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - ఆలమూరు

మడికి రావిచెట్టు సెంటర్ వద్ద ప్రజా విరాళాలతో నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో అర్చకులు కాళ్ళకూరి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్టాపన గురువారం ఘనంగా నిర్వహించారు. కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో నందిగూడెం గ్రామంలో కోళ్ల ఫారంలో పనిచేస్తున్న సతామీ కోటల్(30) ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోయిందని పోలీసులు తెలిపారు. నందిగూడెం గ్రామంలో కాకర్ల దివాకర్, సంజీవ కుమార్ కోళ్లఫారం నడుతుపుతున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన కొంత మంది కూలీలు ఇందులో పనిచేస్తున్నారు. సతామి కోటల్(30), సునీల్ కోటల్ సహజీవనం చేస్తూ కోళ్ల ఫారంలో కొంత కాలంగా పనిచేస్తున్నారు. బుధవారం ఆమె తోటి పని వారితో కొయ్యలగూడెం వారపు సంతకు వెళ్లి వచ్చింది. సునీల్ కోటల్ తన మొదటి భార్య బ్యాంకు ఖాతకు రూ.5వేలను పంపించాడు. ఈ విషయమై ఇరువురికీ తగాదా జరిగింది. ఆగ్రహంతం సతామీకోటల్ ఇంట్లోకి వెళ్లి గడియ పెట్టుకుని సీలింగ్ ఫ్యాన్‌కి ఉరి వేసుకుంది. చుట్టూ పక్కల వారు తలుపులు పగలగొట్టి చూసేటప్పటికి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. కిందకి దింపి చూడగా అప్పటికే చనిపోయింది. కోళ్ల ఫారం యజమాని ద్వారా సమాచారం తెలుసుకుని నందిగూడెం విఆర్ఒ కొత్తపల్లి రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు.


చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్

ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి చోరీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ గ్రామ పరిధి లంక పొలాల్లో గోదావరి నది ఏటిగట్టు సమీపాన రైతుల మోటార్లకు విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌కో ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్లో బుధవారం అర్ధరాత్రి రాగి తీగలు చోరీకి గురైనట్లు స్థానిక రైతులు తెలిపారు. ఆ శాఖ అధికారులు ఇటీవల నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారన్నారు. అయితే గురువారం ఉదయం వచ్చేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్తు సరఫరాను నిలిపివేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి దానిలోని రాగి తీగలను చోరీ చేసినట్లు గుర్తించమన్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ సుమారు రూ.2 లక్షల విలువ ఉంటుందని స్థానిక లైన్మెన్ తెలియజేశారు. దీనిపై సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకుని, ఆ ప్రదేశంలో మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.


ప్రమాదానికి గురైన లారీ

హోటల్‌లోకి దూసుకెళ్లిన లారీ

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

తాడేపల్లిగూడెం నుంచి కె.గంగవరంకు ఎటుగట్టు మీదిగా ధాన్యం లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి మండల కేంద్రమైన కపిలేశ్వరపురం పుష్కరాల రేవు వద్ద ఆనుకుని ఉన్న హోటల్‌లోకి దూసుకు వెళ్లింది. హోటల్ నిర్వాహకులు మోటిపల్లి వెంకట రమణ (రవి) చెందిన హోటల్లోకి బుధవారం రాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో లారీ దూసుకు పోవడంతో షెడ్ తో పాటు వంట సామగ్రి పూర్తిగా దెబ్బతింది. రాత్రి సమయంలో హోటల్ నిర్వాహకులు ,అక్కడ ఎవ్వరు లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లారీ బ్రేక్ పడకపోవడం వల్ల అదుపుతప్పి హెూటల్ లోకి దూసుకు వెళ్లిందని లారీ డ్రైవర్ సతీష్ తెలిపారు, దీనిపై రాజీ కుదిరినట్లు సమాచారం.


దగ్ధమైన బైకు

బైకు దగ్ధం కేసు నమోదు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఇంటి వద్ద పార్క్ చేసి ఉంచిన మోటార్ సైకిల్ ను దగ్ధం చేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ సిహెచ్.రాజేష్ కథనం మేరకు భీమనపల్లి పంచాయతీ సూధాపాలెంకు చెందిన మట్టపర్తి శ్రీకృష్ణ ప్రభాకరరావుకు చెంది మోటార్ సైకిల్ తన ఇంటి వద్ద పార్కింగ్ చేశాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో బుధవారం రాత్రి శ్రీ కృష్ణ ప్రభాకరరావు సమీప బంధువు గంప అనిల్ కుమార్ మోటార్ సైకిల్ పై పెట్రోలు పోసి నిప్పు పెట్టి అంటించినట్టు శ్రీకృష్ణ ప్రభాకరరావు భార్య లక్ష్మీ ప్రసన్న తమకు ఫిర్యాదు చేసిందన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

చేనేత కార్మికులకు సోలార్ యూనిట్ల పంపిణీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకోసం అమలు చేస్తున్న స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా మంజూరైన సోలార్ యూనిట్లను గురువారం పంపిణీ చేశారు. ఆదివారపుపేటలోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 25 మంది చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని, ఈ స్కీం ద్వారా ఇప్పటికే జాకాడ మోటర్లు, మిషన్లు మంత్రి సుభాష్ చే పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధికారులు, కూటమి నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

కోకో హబ్‌గా కోనసీమ


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల్లో అంతర పంటగా కోకో సాగుకు అనువైన వాతావరణం ఉందని, ఆ దిశగా కోకో సాగు విస్తీర్ణాన్ని దశల వారీగా పెంచుతూ కోకో హబ్ గా జిల్లాను తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఉద్యాన అధికా రులను ఆదేశించారు .గురు వారం స్థానిక కలె క్టరేట్ నందు జిల్లాస్థాయి కోకో కమిటీ ఆధ్వర్యంలో ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్తలు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి కోకో కాయల కోత అనంతరం ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకై చేపట్టాల్సిన చర్యలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఏక పంటగా కొబ్బరి సాగుతో విరాజిల్లేదని ఫీడ్ నల్లి తాకిడి తో కొబ్బరి దిగుబడి తగ్గిపో యి కేవలం కొబ్బరి పై ఆధార పడి రైతు మనుగడ సాగించ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి తరుణంలో రైతును అన్ని విధాలుగా ఆదుకుంది కోకో పంటని, కాబట్టి కొబ్బరిలో అంతర పంటగా సాగు చేయ డానికి అత్యంత అను కూలమైన వాతావరణం ఉందని నాటిన మూడో ఏడాది నుంచి దిగుబడి వస్తుందని కాయల నుండి తీసిన గింజలను నాణ్యతతో ప్రాసెసింగ్ చేయు విధానాల పట్ల స్థానిక రైతాం గానికి అవగాహన లేక పోవ డంతో గిట్టుబాటు ధరలు పొందలేకపోతున్న నేప థ్యంలో వెయ్యి ఎకరాలకు ఒక కామన్ పర్మెంటేషన్ కేంద్రాన్ని ఒక ఎకరం స్థలంలో నెలకొల్పే దిశగా సమగ్ర ప్రతిపాదనలు రూపకల్పనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు కాయలు కోత పులియబెట్టుట పెట్టే పద్ధతి, బుట్ట పద్ధతి, కత్రిమంగా ఎండబెట్టుట. గింజల గ్రేడింగ్, నిల్వ చేయ డం అంశాలకు సంబంధించి యూనిట్ నెలకొల్పేందుకు షెడ్లు నిర్మాణం మానవ వనరుల లభ్యత, వివిధ రకాల పరికరాలు ఏర్పాటు శాస్త్రవేత్తల సమన్వయంతో సమగ్రమైన ప్రతిపాదనలను రూపొందించి సమర్పించాలన్నారు. ప్రభుత్వ పరంగానే యూనిట్లు నెలకొల్పుతూ రైతుల నుండి నేరుగా కాయలను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేసి పూర్తి నాణ్యత ప్రమాణాలతో గింజలను రూపొందించి కంపెనీలకు విక్రయించడం జరుగుతుం దన్నారు.

నూతన వంతెనల నిర్మాణానికి చర్యలు

అమలాపురం పట్టణంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ రద్దీ పెరిగిన కారణంగా నూతన వంతెనల నిర్మా ణానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు గురువారం స్థానిక ఈదరపల్లి వంతెన వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనంద రావు, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంతెన స్థితిగతులు రాకపోకల అంశాలపై శాసనసభ్య లు జిల్లా కలెక్టర్ కి వివరించారు. వంతెనకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను వారు నిశితంగా పరిశీలించి వంతెన నిర్మాణానికి ఏ విధమైన అడ్డంకులను లేకుండా పూర్తిగా ఆక్ర మణలను తొలగిం చాలని ఆదేశించారు. వంతెన వద్ద రోడ్ల ఇరువైపులా ఉన్న ఆక్రమణల వివరాలను ఆర్‌డిఒ, తహశీల్దార్లు, సర్వేయర్లు కలెక్టర్‌కు రికార్డుల ఆధారంగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పి బి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


అంబాజీపేటలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల వివిధ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు గురువారం ఇంటర్వ్యూలను అధికారులు నిర్వహించారు.

అంబాజీపేట: మండల పరిధిలో వివిధ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు గురువారం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపిడిఒ జివి.సరోవరరావు, ఆయా బ్యాంక్ మేనేజర్ లు, వివిధ కార్పొరేషన్ ల ఫీల్డ్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 1397 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా 979 మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరైనారు.కార్యక్రమంలో మండలపరిషత్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ లు,మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం**: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపిడిఒ కె.రత్నకుమారి తెలిపారు. ఇందుకోసం 653 మంది లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా 402 మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూకు హాజరయ్యారన్నారు. **రామచంద్రపురం**: రామచంద్రాపురం మండల పరిషత్ కార్యాలయానికి గురువారం పెద్ద ఎత్తున అభ్యర్థులు పోటెత్తారు. 2404 మంది అభ్యర్థులు రుణాల కోసందరఖాస్తు చేసుకోగా వారిలో 1344 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. **ఆలమూరు:** వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఐ.రాజు ఆధ్వర్యంలో గురువారం బ్యాంక్ అధికారుల సమ క్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజు మాట్లాడుతూ ఈ ఇంటర్వ్యూలు రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున 379 మందికి, రెండవ రోజున 378 మందికి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, కార్యదర్శులు వి.వేణి, సాయి ప్రసాద్, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సభలు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట సబ్‌డివిజన్ పరిధిలో ప్రస్తుతం పోలీసు యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉందని కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ఉత్సవాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు శాఖకు సహకరించాలని కోరారు.

ముందస్తు అనుమతులు తప్పనిసరి

కాట్రేనికోన: మండల వ్యాప్తంగా ఎక్కడైనా ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలులేదని ఎస్ఐ అవినాష్ హెచ్చరించారు. ఆయన గురువారం విలేకరు లతో మాట్లాడుతూ ఎవరైనాపై కార్యక్రమాలు నిర్వహించాలని కుంటే ముందస్తుగా అమలాపురం పోలీస్ సబ్ డివిజనల్ అధికారి వద్ద ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనకాడబోమని ఎస్ఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో కొండపల్లి గనిరాజు మాతృమూర్తి పెదకార్యం సందర్భంగా ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత ఛైర్మన్ జుజ్జవరపు వెంకటకృష్ణప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మానవత డైరెక్టర్ ఆళ్ల వీరవెంకటసత్యనారాయణ, మానవత కుటుంబ సభ్యులు గూడపాటి రాజా, హరిబాబు, గారపాటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం నేడు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

మండలంలోని బిసి, కాపు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఎంపిడిఒ వివివిఎస్.రామారావు తెలిపారు. 885 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరికి శుక్ర, శనివారాల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు.

ఇంటర్వ్యూలకు 251 మంది హాజరు

చాగల్లు: చాగల్లు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, యూనియన్ బ్యాంకు మల్లవరం మేనేజర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రుణాల ఇంటర్వూలకు 251 మంది హాజరయ్యారు. కలవలపల్లి, మార్కొండపాడ, నందిగంపాడు, ఎస్.ముప్పవరం, ఊనగట్లకు చెందిన 332 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎంపిడిఒ తలెఇఆపరు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

నేడు దేవరపల్లిలో లైన్స్ మెయింటెనెన్స్ నిమిత్తం 33/11కెవి దేవరపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో 11కెవి దేవరపల్లి మార్కెట్ ఫీడరు, 11కెవి దేవరపల్లి హెడ్ క్వార్టర్ ఫీడర్లకు సరఫరా ఉండదని ఇఇ ఎన్.నారాయణఅప్పారావు తెలిపారు. వీటి పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 7:30 గంటల నుంచి మధ్యాహ్నం 1. 30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని తెలిపారు.

నేడు సబ్ స్టేషన్‌లో మరమ్మతులు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలం మిర్తిపాడు సబ్ స్టేషన్‌లో శుక్రవారం మరమ్మతులు నిర్వహించనున్నట్టు ఇఇ దాట్ల శ్రీధర్‌వర్మ తలెఇపారు. ఈ కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్టు తెలిపారు. మిర్తిపాడు, ఉండేశ్వరపురం, బొబ్బిలంక, ములకల్లంక గ్రామాలకు, వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలని వినతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం


వినతిపత్రం ఇస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును పెంపు చేయాలని ముమ్మిడివరం నగర పంచాయతీ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు గురువారం నగర పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో కమిషనర్ రవివర్మ కు పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం లేక చాలీచాలని వేతనంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు/ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల వలె ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంపు చేయాలన్నారు. ఇప్పటి వరకు అమలౌతున్న అప్కోస్ విధానాన్ని కొనసాగించాలని, ప్రయివేటు ఏజెన్సీల ఏర్పాటు విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ తమ డిమాండ్లను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కషి చేయాలని డిమాండ్ చేశారు. పరిష్కారం కానీ పక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, ఎస్.అరుణ్ కుమార్, జి.రమేష్, సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎస్ఎన్‌వై వి.రామరాజు, పి.రవీంద్ర, ఆర్.అరుణ, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ హెచ్‌సి శ్రీనివాస్‌కు ఎస్ఐగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - ఆలమూరు


గెడ్డం శ్రీనివాసరావు

ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గెడ్డం శ్రీనివాసరావుకు ఎస్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్న హెచ్‌సిలకు పదోన్నతులు కల్పించడంలో భాగంగా ఆలమూరు కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాస్‌కు ఉద్యోగన్నతి లభించింది. ఆయన ఆలమూరులోనే బాధ్య తలు స్వీకరించారు. ఎక్సైజ్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను ఎక్సైజ్ ఎఎస్.అమర్‌బాబు, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ రాంబాబు అభినందించారు.

7న బార్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి- రామచంద్రపురం

రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నటు ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి టి. చలపతి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటలు వరకు నిర్వహిస్తారన్నారు. అదే రోజు కౌంటింగ్ నిర్వహి స్తామన్నారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, స్పోర్ట్స్ , కల్చరల్ పదవులకు ఇద్దరు ఇద్దరు చొప్పున ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయడంతో వారి మధ్య పోటీ ఉంటుందన్నారు. మహిళా న్యాయవాదుల ప్రతినిధిగా లకాని పద్మ కమల కుమారి ఒకరే నామినేషన్ వేయడంతో ఆమె ఏకగ్రమయ్యారని వివరించారు.

సాధారణ కాన్పులపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి నందు గురువారం గర్భిణులకు సాధారణ కాన్పుపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ వైద్యురాలు బి.సాయి శృతి మాట్లాడుతూ గర్భిణులకు సాధారణ కాన్పు వల్ల తల్లీబిడ్డకు క్షేమమని పేర్కొన్నారు. ప్రసవం జరిగిన వెంటనే శిశువుకు ముర్రిపాలు పట్టించడం ద్వారా వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి వైద్యులు, గర్భిణులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సికి ఇసిజి యంత్రం బహూకరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని గురువారం గ్రామానికి చెందిన సంకాబత్తుల సుబ్బారావు మనవడు బిరద సూర్య ప్రకాష్ ఇసిజి మెషీన్‌ను బహూకరించారు. దీనిని రాగం రామచంద్రరావు ప్రారంభిం చారు. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక గ్రామాల సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు ,మాజీ సర్పంచులు సంకాబత్తుల స్వామి కాపు, కొండేటి నాగేశ్వరరావు, అంగర ఉప సర్పంచ్ యర్రా వీరన్న బాబు తదితరులు పాల్గొన్నారు.